రాజకీయ కుట్రతోనే కస్బె కట్కూర్‌లో ఓట్లు తొలగించిన్రు

- అధికారులపై న్యాయపోరాటం తప్పదు
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతల ఆందోళన

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచ్ వేణుగోపాలరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 23: అధికార పార్టీ నాయకుల రాజకీయ కుట్రతోనే కస్బెకట్కూర్ గ్రామ ఓటరు జాబితాలో నుంచి అధికారులు 82 మంది ఓట్లను తొలగించారని ఆ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నేత వలకొండ వేణుగోపాలరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధులతో కలిసి ఆందోళన చేశారు. సదరు వ్యక్తులు వారికి ఓట్లు వేయడం లేదనే నెపంతో, అధికార పార్టీ నేతలు కుట్రతోనే తొలగించారని ఆరోపించారు. తొలగించిన ఓటర్లు అంతా స్థానికులే అని, వేర్వేరు చోట్ల ఉద్యోగాలు చేసుకుంటున్నారని వివరించారు. ఈ విషయమై ఆర్డీవో, తహసీల్దార్‌ను కలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని అధికారులకు సూచించారు. ఓటు తీసేయాలంటే కుటుంబ సభ్యులు ఫాం -7 ఇస్తేనే వీలుంటుందన్నారు. కానీ నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక బీఎల్‌వో నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యతిరేకంగా ఉన్నవారందరి ఓట్లు తొలగిస్తే గెలుస్తామని కుట్రపూరితంగా కొందరు నేతలు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్ల తొలగింపుపై న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు. వారివెంట అమర్‌రావు, జీవన్, శ్రీపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ ఉన్నారు.

ఫ్యాషన్‌కు అనుగుణంగా డిజైన్ చేయాలి

- శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ రంగప్రసాద్

శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డీఆర్ రంగప్రసాద్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

వేములవాడ రూరల్, డిసెంబర్ 23: ఫ్యాషన్‌కు అనుగుణంగా దుస్తులను డిజైన్ చేయాలని శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ రంగప్రసాద్ సూచించారు. సోమవారం వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లి రోడ్డులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో దుస్తుల రిటైలింగ్, వినియోగదారుల ప్రవర్తన, మార్కెట్ విశ్లేషణ, రిటైలింగ్‌లో తాజా పోకడలు తదితర అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించగా, ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రస్తుత మార్కెట్ అనుగుణంగా వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా దుస్తులను డిజైన్ చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం కంట్రోలర్‌ను ఘనంగా సత్కరించారు.

జాప్యం చేయొద్దు

- సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజావాణికి 142 దరఖాస్తులు

ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, డిసెంబర్ 23: ప్రజావాణిలో సమస్యలపై ప్రజలు ఇచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని, జాప్యం చేయొద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు 58, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 20, ఎస్‌డీసీకి 10, ఎస్పీకి 7, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ అధికారికి 4 చొప్పున, ఎల్‌డీఎం, వేములవాడ మున్సిపల్ కార్యాలయానికి, ఉపాధి కల్పన శాఖకు 3 చొప్పున, డీసీఎస్ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎంపీడీవో కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, బోయినపల్లికి రెండు చొప్పున, ఎంపీడీవో ఇల్లంతకుంట, ముస్తాబాద్, గంభీరావుపేట చందుర్తి, ఇరిగేషన్, జిల్లా వైద్యాధికారి, డీఏవో, డీఎం డబ్ల్యూఓ, సెస్, డీటీడబ్ల్యూఓ, హ్యాండ్ లూం అండ్ టెక్స్‌టైల్స్, డీపీఆర్ఈ, డీఎస్‌సీడీఓ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీ సిరిసిల్ల, డీబీసీడీఓ ఒకటి చొప్పున మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన శీలం జ్యోతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంది. గ్రామంలో సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరింది. ప్రజాపాలన దరఖాస్తు రశీదుతో కలెక్టరేట్‌కు వచ్చింది. ఇందిరమ్మ ఇంటి యాప్‌లో తన పేరు లేదని స్థానిక అధికారులు చెబుతున్నారని, ఆన్‌లైన్ నమోదు చేసి ఇల్లు మంజూరు చేయించాలని వేడుకుంది.

రూ.5లక్షలు మంజూరు చేయాలి

తమది పేద కుటుంబమని, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిరిసిల్ల సాయినగర్‌కు చెందిన నల్ల నవ్య ప్రజావాణిలో విజ్ఞప్తి చేసింది. పద్మశాలి కులానికి చెందిన తాను బీడీలు చేస్తూ ఉపాధి పొందుతున్నానని, భర్త మహేందర్ చేనేత కార్మికుడిగా పని చేస్తారని పేర్కొన్నది. కొన్నేండ్లుగా అద్దె ఇంట్లో ఉంటూ జీవిస్తున్నామని, గతంలో అప్పు చేసి సాయినగర్‌లో స్థలం కొనుగోలు చేశామని, ఇందిరమ్మ పథకం నిధులు మంజూరు చేయించాలని వేడుకున్నది.

'రిక్వెస్ట్ బస్టాప్' ఏర్పాటు చేయాలి

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ కోసం గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. చుట్టుపక్కల దాదాపు 10 గ్రామాల ప్రజలు హైదరాబాద్ వెళ్లాలంటే బద్దెనపల్లి స్టేజీకి వచ్చి బస్సు ఎక్కాల్సి ఉంటుందని, ఈ క్రమంలో గ్రామ కూడలిలో బస్‌స్టాప్, రిక్వెస్ట్ స్టాప్‌లను కేటాయించాలని కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జీ అభినయ్‌గౌడ్, ఎస్ పరమేశ్, జె శ్రీనివాస్, కె దిలీప్‌కుమార్, ఎండీ మక్బూల్ కోరారు.

యూనిఫామ్ ఆర్డర్స్ ఇప్పించాలి..

సంక్షేమ హాస్టళ్లలో చదివే పిల్లల యూనిఫాం ఆర్డర్లు తమకు ఇప్పించాలని సిరిసిల్లకు చెందిన వినాయక్ మహిళా గ్రూపు సభ్యులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే 2021, 22కు సంబంధించిన ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రూ.3,10,880 ఇప్పించి, తమ గ్రూపును ఆదుకోవాలని ఈ రూప, వీ భానుశ్రీ కోరారు.

పింఛన్ ఇప్పించాలి..

మాది ఇల్లంతకుంట మండలం దాచారం. నాకు నాలుగు నెలలుగా వృద్ధాప్య పెన్షన్ రావడం లేదు. క్రాప్ లోన్ పెండింగ్‌లో ఉందని బ్యాంకు సిబ్బంది నా ఖాతాను నిలిపివేసిన్రు. నాకు గుండె సంబంధిత సమస్య ఉంది. పింఛన్ డబ్బులతోనే నెలనెలా మందులు కొనుక్కుంట. ఇట్లా ఖాతా బంద్ చేస్తే నా గతి ఏం కాను. సారూ స్పందించి పింఛన్ వచ్చేలా చేయండి.

- పోలంపల్లి విమల, దాచారం

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 23: తంగళ్లపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇమ్మానుయేలు చర్చి కాంపౌండ్‌లో జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జేమ్స్ రెడ్డి సమక్షంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. తహసీల్దార్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్పర్సన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాలగం ప్రవీణ్, వెంకటరెడ్డి,తిరుపతిరెడ్డి, పెద్దూరి తిరుపతి, బైరినేని రాము, ప్రేమ్‌కుమార్, ప్రశాంత్ ఉన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 23: మండలం కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఆర్ సురేష్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో క్రైస్తవులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. ఏసుక్రీస్తు సన్నిధిలో వేడుకలను జరుపుకోవడం శుభప్రదమన్నారు. ఇక్కడ మండల అభివృద్ధి అధికారి బీరయ్య, పాస్టర్స్ కృష్ణంరాజు, వివిధ గ్రామాల క్రైస్తవ పాస్టర్లు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో అధికారులు

వీర్నపల్లి, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. తహసీల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని చెప్పారు. ఇక్కడ పాస్టర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పౌలు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఎంపీడీఓ వాజిద్, ఏఎంసీ డైరెక్టర్‌లు శ్రీనివాస్ చంద్రమౌళి, శ్రీనివాస్,నర్సింగం, సంతోష్, మండల నాయకులు రాజు నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశ్ నాయక్, ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్ పోర్టు పోయినది

అల్లూరి సాయికేశవరెడ్డి S/o.అల్లూరి శ్రీనివాసరెడ్డి మం॥ మల్యాల గారికి సంబంధించిన P9300564 నంబర్ గల పాస్‌పోర్టు జగిత్యాల జిల్లా మల్యాలలో అంగడి బజారు దారిలో వెళుండగా బైక్ పై నుండి పడిపోయినది ఇది దొరికిన వారు మాకు తెలియజేయగలరని మనవి. దొరికిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. అల్లూరి సాయి కేశవరెడ్డి. 14-2-90/A కొత్తపేట్ ఏరియా మల్యాల జగిత్యాల.
సెల్: 8639219836

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బహుభాషా కోవిదుడు పీవీ

పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేములవాడ, డిసెంబర్ 23: బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శిశేట్టి లక్ష్మీనారాయణ, విజయ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

గంభీరావుపేట, డిసెంబర్ 23: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంగళి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తుల కోసం నాలుగు నెలల క్రితం రూ.1.93లక్షలను ప్రత్యేకాధికారి డ్రా చేశారని, కానీ వారికి మాత్రం డ్రెస్సులు అందించలేదని, ఈ విషయమైన కలెక్టర్‌కు ఇటీవలే తాను ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కలెక్టర్ స్పందించి 23న ఉదయం 10:30గంటలకు విచారణ చేపట్టాలని జడ్పీ డిప్యూటీ సీఈఓను అదేశించారని వివరించారు. అయితే తమకు ప్రభుత్వ అధికారులు అందించిన లేఖ ప్రకారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయం వద్ద పడిగాపులు కాసినా ఏ ఒక్క అధికారి విచారణకు రాలేదని చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ఇల్లంతకుంట, డిసెంబర్ 23: రైతులు క్రిమి సంహారిక మందుల పిచికారి సమయంలో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి సూచించారు. సోమవారం కొత్తూరు రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. రసాయన మందులు పిచికారి చేసే టైంలో ముఖానికి మాస్క్, కండ్లజోడు, చేతి తొడుగులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అనంతరం కోరమండల్ కంపెనీ యాజమాన్యం తరపున రైతులకు సేఫ్టీ కిట్లను అందజేశారు. ఇక్కడ మేనేజర్ ప్రేమ్ సాయినాథ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లలిత ఉన్నారు.

'మర్రి చెట్టు కింద మనోళ్లు' సినిమా షూటింగ్ ప్రారంభం

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 23: శ్రీ నారసింహా చిత్రాలయ బ్యానర్‌పై నరేశ్ వర్మ ముద్దం దర్శకత్వంలో ప్రమోవ్ దేవా, రణధీర్ కీర్తన స్వర్గం, ముస్కాన్ రాజేందర్ హీరో హీరోయిన్‌గా మర్రిచెట్టుకింద మనోళ్లు సినిమా షూటింగ్‌ను శుక్రవారం నటుడు బాబూమోహన్ నటీనటులపై క్లాప్‌కొట్టి, ఆర్టిస్ట్ నాగమహేశ్ కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్ తదితరులున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, డిసెంబర్ 23: యువత క్రీడలతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 'ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నీ'ని ప్రారంభించి, మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇక్కడ మండల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు క్రీడాకారులు ఉన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

అంబరాన్నంటిన రైతు దినోత్సవం

వేములవాడ: రైతులను సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు

వేములవాడ, డిసెంబర్ 23: జాతీయ రైతు దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో కాపు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి కూరగాయల కొమురయ్య మాట్లాడుతూ రైతు పండించిన పంటకు కర్షకుడు ధర నిర్ణయించిన నాడే రైతే రాజు అవుతాడన్నారు. అలాంటి రోజును ప్రభుత్వాలు తీసుకురావాలని కోరారు. రైతు దినోత్సవం సందర్భంగా 20 మంది రైతులను సత్కరించారు. ఇక్కడ కాపు సంఘం నాయకులు గోపు బాల రాజు, చిలుక రమేశ్, నామాల పోశేట్టి, మారం కుమార్, బొందిల మహేశ్, శేఖర్, రాజు ఉన్నారు.

బోయినపల్లి, డిసెంబర్ 23: మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రైతులకు స్వీటు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు నాగ మల్లేశం, రైతులు శంకర్, కొమురయ్య, గంగాధర్, ద్యావ నరేందర్‌రెడ్డి, మారం అనిల్, తిరుపతి, శంకర్, బాస సుధాకర్, సంబ కొమురయ్య, లక్ష్మీనారాయణ, మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మిడ్డే మీల్స్ పెట్టాలి

గంభీరావుపేట, డిసెంబర్ 23: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి గుండెల్లి కల్యాణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యాపకులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని, విద్యార్థులు అర్ధాకలితో బాధపడకుండా మధ్యాహ్న భోజనం సమకూర్చాలని కోరారు. అనంతరం కళాశాలలో విద్యార్థి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కల్యాణ్‌కుమార్

గణిత మేధావికి ఘన నివాళి

కోనరావుపేట, డిసెంబర్ 23: గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రిన్సిపాల్ అంచ శివకుమార్ రెడ్డి కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మాథమాటిక్స్ డేను నిర్వహించారు. రంగోలి మ్యాథ్స్, క్విజ్‌పోటీ, మెమోరీ టెస్ట్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్ వంటి పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాజరు శాతాన్ని పెంచాలి

కోనరావుపేట, డిసెంబర్ 23: విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఇప్పటిదాకా పరీక్ష ఫీజు చెల్లించని వారు వెంటనే చెల్లించాలని సూచించారు. విద్యార్థులకు 90 రోజుల ప్రత్యేక ప్రణాళిక రూపొందించి శతం శాతం ఫలితాలు రాబట్టేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ భూమేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అనాథలకు దుస్తుల పంపిణీ

చందుర్తి, డిసెంబర్ 23: సిరిసిల్ల ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పుల్కం మధు ఉదారతను చాటుకున్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా 50 మంది అనాథలకు దుస్తులు, దుప్పట్లు సమకూర్చారు. ఈ క్రమంలో సోమవారం మూడపల్లిలోని గాస్పల్ ప్రేయర్ హాల్ చర్చికి మధు కుటుంబ సభ్యులు వెళ్లి అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. ఇక్కడ పాస్టర్ గోలి నరసింహారెడ్డి, సంఘ పెద్దలు పుల్కం నారాయణ, కట్కూరి పర్సయ్య, కనకరాజు, కొమ్ము రాజనర్సు, గోలి శ్రీనివాస్, బొడ్డు ప్రకాశ్, పుల్కం కరుణాకర్, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ గోలి కరుణాకర్, పుల్కం శ్రీనివాస్, లచ్చయ్య, బొప్ప లచ్చయ్య పాల్గొన్నారు.

రామన్నపేటలో వరి నాటు ధ్వంసం

పొలంలో బండరాళ్లు

చందుర్తి,డిసెంబర్ 23: సొంత పట్టా భూమిలో నుంచి వారి పొలానికి దారి ఇవ్వాలని దౌర్జన్యం చేస్తూ, తన వరి నాటును ధ్వంసం చేస్తున్నారని వాపోతూ రామన్నపేటకు చెందిన ఓ మహిళ ఠాణా సోమవారం మెట్లెక్కింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రామన్నపేటకు చెందిన పురుగుల నర్సవ్వకు చందుర్తి శివారులో సర్వే నంబరు 198లో 1.35 ఎకరాల భూమి ఉంది. వరి సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. ఈమె భూమి పక్కనే గ్రామానికి చెందిన తిప్పని శ్రీనివాస్, న్యాత రాకేష్, న్యాత రాజు, నేరేటి దేవయ్యకు భూములున్నాయి. వారికి దారి లేదు. ఇన్ని రోజులు నర్సవ్వ పొలంలోని గట్లమీది నుంచే వారి పొలానికి వెళ్తున్నారు. అయితే కొన్నేళ్లుగా నర్సవ్వ భూమిలో నుంచి దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో నర్సవ్వ పొలంలో నుంచి దారి వేసేందుకు ప్రయత్నించారు. పెద్ద మనుషులతో సమక్షంలో పంచాయతీ కూడా జరిగింది. అయినా వారి తీరు మారలేదు. తిప్పని శ్రీనివాస్ చందుర్తిలో మీ సేవ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా, అతనికి ఉన్న పరిచయాలను అవకాశంగా తీసుకొని ఈ నలుగురు కలిసి నర్సవ్వను మళ్లీ ఇబ్బందులు పెడుతున్నారు. ఈ నెల 21న శ్రీనివాస్, న్యాత రాకేష్, న్యాత రాజు, నేరేటి దేవయ్య కలిసి పొలంలో బండ రాళ్లు వేసి పాడు చేశారని, భూమిలోకి వస్తే నరికేస్తామని తనను, తన కుటుంబ సభ్యులను బెదిరించారని, వారితో ప్రాణ భయం ఉందని సోమవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కంది చేను దహనం

ముస్తాబాద్, డిసెంబర్ 23: చీకోడు గ్రామానికి చెందిన చెర్ల పల్లి తిరుమల్‌రెడ్డి తన వ్యవసాయ పొలంలో వేసిన కంది చేనును గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. ఈ మేరకు బాధితుడు సోమవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విజయవంతం చేయండి

కోనరావుపేట, డిసెంబర్ 23: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండని జిల్లా ప్రధాన కార్యదర్శి జంగటి రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను సోమవారం మండల కేంద్రంలో ఏంఈవో మురళినాయక్‌తో కలిసి అవిష్కరించారు. విద్య, వైజ్ఞానిక సభలు నల్లగొండ జిల్లాలో 28, 29, 30తేదీల్లో జరుగుతాయని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పలువురు ప్రముఖులు సభలో పాల్గొని విద్యారంగంతో పాటు పలు అంశాలపై ప్రసంగిస్తారని వెల్లడించారు. ఇక్కడ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్‌రావు, మండలాధ్యక్షుడు మ్యాక వేంకటేశం, ప్రధాన కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

వ్యవసాయ బావుల విద్యుత్ బిల్లు రూ.30 అదనం

ముస్తాబాద్, డిసెంబర్ 23: సెస్ పరిధిలోని వ్యవసాయ బావుల విద్యుత్ బిల్లు పెంపుపై రైతుల నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వ్యవసాయ బావులకు ఆరు నెలలకు విద్యుత్ బిల్లు రూ.180 ఉండగా , ప్రస్తుతం నెలకు అదనంగా రూ.30 ఫిక్స్‌డ్ చార్జీలు వేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఈ విషయమై సెస్ అధికారులను వివరణ కోరగా, 2024 ఫిబ్రవరి నుంచి 2025 మే వరకు 16 నెలలు అదనంగా రూ.30 ఫిక్స్‌డ్ చార్జీలు వస్తున్నాయని, రైతులు వారి ఇష్ట ప్రకారం చెల్లించుకోవచ్చని తెలిపారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

రుద్రంగి, డిసెంబర్ 23: మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లూరి సంతోష్‌రెడ్డిని చందుర్తి పీఏసీఎస్ చెర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ సోమవారం శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం కింద సోమవారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఇక్కడ వైద్యాధికారి సాయిచంద్ర, సంధ్యారాణి, అధ్యాపకులు ఉన్నారు.

కళాకారులకు కృతజ్ఞతలు

వేములవాడ టౌన్, డిసెంబర్ 23: ఈ నెల 21న హైదరాబాద్